క్లుప్తంగా

కోర్ ఉద్యోగాలపై అవగాహన సదస్సు

ఒంగోలు: స్థానిక పేస్ ఇంజినీరింగ్ కాలేజీలో ట్రిపుల్‌ఈ, మెకానికల్ ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులకు కోర్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించారు. నోబెల్ హైజిన్ ప్రైవేటు లిమిటెడ్, ముంబైకి చెందిన ఎస్.కె.ఎస్ నాయుడు మాట్లాడుతూ మెకానికల్, ఎలక్ట్రికల్ విభాగాలు లాభదాయకంగా ఉంటాయన్నారు. పరిశోధన, విశ్లేషణ చేసేందుకు పరికరాలు, వాటి రూపకల్పన ఉంటాయన్నారు. కోర్ కంపెనీలైన మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ పూర్తిచేసిన వారికి అధిక జీతం, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. కాలేజీ సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ వీరాంజనేయులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయం చూపించాలి

ఒంగోలు: భగీరథ కెమికల్స్ రద్దు నిర్ణయంతో ఉపాధికి గండి పడుతుందని కనుక ముందుగా ఉద్యోగులకు ప్రత్యామ్నాయం చూపించి అనంతరం ఫ్యాక్టరీని మూసివేయించాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సృజన్ మాదిగ పేర్కొన్నారు. స్థానిక అంబేడ్కర్ భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఫ్యాక్టరీ తొలగింపునకు తాము వ్యతిరేకం కాదని, అయితే దానివల్ల అందులో పనిచేసే ఉద్యోగులు రోడ్డున పడకుండా చూడాలని తాము కోరుతున్నామన్నారు. దళిత సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు చప్పిడి వెంగళరావు, మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర కన్వీనర్ పాలడుగు రమేష్ పాల్గొన్నారు.

సబ్సిడీపై బిందు సేద్య పరికరాలు

కొమరోలు: 90 శాతం సబ్సిడీపై చిన్న, సన్నకారు రైతులకు బిందు సేద్య పరికరాలను ప్రభుత్వం అందజేస్తోందని గిద్దలూరు ఉద్యానవన శాఖాధికారి విష్ణుప్రియ తెలిపారు. మండలంలోని అల్లినగరంలో ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఆఫ్టర్ సేల్స్ సర్వీస్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. బిందు సేద్య పరికరాల వినియోగం గురించి, బిందు సేద్యం ద్వారా నీరు, ఎరువులు, యాజమాన్యం, ఆమ్ల చికిత్స ద్వారా బిందుసేద్య పరికరాలను శుభ్రం చేసుకుని వినియోగాలను పెంచడం గురించి రైతులకు ఉద్యానవన శాఖాధికారి విష్ణుప్రియ అవగాహన కల్పించారు. ఎంఐఏఓ మోహనకృష్ణ, భూమి కంపెనీ డీసీఓ గురువయ్య పాల్గొన్నారు.

కిట్స్‌లో అవగాహన కార్యక్రమం

మార్కాపురం: కృష్ణచైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో క్రియేటివ్ థింకింగ్ డెవలప్‌మెంటు అండ్ ఎంప్లాయిమెంటుపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల కరస్పాండెంట్ అన్నా కృష్ణ చైతన్య తెలిపారు. డాక్టర్ కె. శ్రీలక్ష్మి, సుబ్బారావు పలు విషయాలపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. కృష్ణారెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. రంగనాయకులు, ఏఓ బి. ప్రభాకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పీవీ అనిల్‌కుమార్, పలు విభాగాల అధిపతులు పి. రామ్మోహన్, డాక్టర్ జె.వి అనిల్‌కుమార్, కె. కిషోర్‌బాబు, కె. రాముడు, ప్రసన్న మురళి, ఎన్. రంగస్వామి పాల్గొన్నారు.

అందరి ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం


సంతనూతలపాడు-గుమ్మలంపాడులో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు


బసవన్నపాలెంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబుతో పార్టీ నాయకులు

- సంతనూతలపాడు శాసన సభ్యుడు టీజేఆర్ సుధాకర్ బాబు

మద్దిపాడు: నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు అన్నారు. గురువారం బసవన్నపాలెం పాఠశాలలో వైద్య శాఖ అధికారులు చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఇంటి నుంచి రాలేని వృద్ధులకు రోగులకు కూడా స్పెషలిస్టు డాక్టర్లతో వైద్యసేవలు అందిస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే జగన్ లక్ష్యమని, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చి దిద్దేందుకు తపిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలపైనే ఆయన ఎక్కువగా దృష్టి సారించారని చెప్పారు. 53 వేల మంది వైద్య సిబ్బందికి ఉద్యోగాలు కల్పించాన్నారు. ప్రతి మండలానికి రెండు పీహెచ్‌సీలు ఏర్పాటు చేశారని, మద్దిపాడు మండలంలో ఇనమనమెళ్లూరు గ్రామానికి రెండవ పీహెచ్‌సీ మంజూరైన సంగతి ప్రజలకు తెలిసిందేనన్నారు. ప్రజల మేలు కోరుకునే వ్యక్తికి వారి దీవెనలు కూడా లభిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఒకటో తేదీనే వలంటీర్లు పెన్షన్‌లు ఠంచన్‌గా ఇచ్చి వెళుతున్నారని తెలిపారు. ముందుగా ఆయన బసవన్నపాలెం వైద్య శిబిరాన్ని ప్రారంభించి అనంతరం రోగులకు పలు రకాల పరీక్షలు నిర్వహిస్తున్న విధానం, డాక్టర్లు రోగులను పరీక్షలు చేస్తున్న విధానాలను పరిశీలించారు. అనంతరం మెడిసిన్ విభాగాన్ని సందర్శించారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ ఇవాంజలిన్ ఆధ్వర్యంలో చిరుధాన్యాలతో చేసిన పౌష్టికాహారాన్ని రుచి చూశారు. మండల కన్వీనర్ మండవ అప్పారావు ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, సీనియర్ నాయకులు గట్టినేని అయ్యన్న, మోరబోయిన సంజీవరావు, మజీద్, గుడ్డపాతల రవి, మండవ బాల చంద్రమౌళి సన్నపు రెడ్డి రమణమ్మ, జిల్లా పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షుడు నర్రా సురేష్, నందిపాడు సొసైటీ అధ్యక్షుడు పూనాటి అప్పారావు, తహసీల్దార్ రజని, ఎంపీటీసీ పైనం ప్రభాకర్, గ్రామ సర్పంచ్ రావి అరుణ, ఎంపీటీసీ రెబ్బవరపు ప్రమీల, అర్థోపెడిక్ వీరయ్య చౌదరి, ఉదయకుమార్, ఆసుపత్రి డాక్టర్లు ఆనందమోహన్, జగదీష్ వినీల చౌదరి పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

చీమకుర్తి: ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు విజ్ఞప్తి చేశారు. గురువారం సంతనూతలపాడు మండలం గుమ్మలంపాడు గ్రామంలో మాట్లాడుతూ వైద్యశిబిరంలో వైద్యపరీక్షలతో పాటు ఉచితంగా మందులను అందించిన వైద్యసిబ్బంది అభినందనీయులన్నారు. మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, ఎంపీపీ బి.విజయ, సర్పంచ్ షేక్ పాత్బ్యా సాహెబ్, సొసైటీ ప్రెసిడెంట్ బి.శివరామయ్య పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు

బూదవాడ గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్యశిబిరాన్ని ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు గురువారం ప్రారంభించారు. స్థానిక డాక్టర్లు గ్రామంలో వైద్యసిబ్బందిచే గుర్తించిన రోగులకు ఉచితంగా వైద్యపరీక్షలను నిర్వహించి మందులను అందించారు. స్థానిక సర్పంచ్ జంగ్రాజుపల్లి మరియమ్మ, ఎంపీటీసీ చిన్నపురెడ్డి సుశీల పాపిరెడ్డి, మేదరమెట్ల శ్రీనివాసులు పాల్గొన్నారు.

గుండాయపాలెంలో జగనన్న సురక్ష

ఒంగోలు రూరల్: రూరల్‌లోని గుండాయపాలెం హైస్కూలులో జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ప్రారంభ కార్యక్రమాన్ని ఒంగోలు ఈవోఆర్డీ మారెడ్డి రమణమ్మ రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. సర్పంచ్ సౌజన్య రామకృష్ణ, కార్యదర్శి ఆశీర్వాదం, పాతపాడు కార్యదర్శి బేబి, కరవది మెడికల్ ఆఫీసర్ సుందర్‌ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈవోఆర్డీ మాట్లాడుతూ ప్రజారోగ్యం కోసం ప్రాధాన్యతనిస్తూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. తీరప్రాంత గ్రామమైన గుండాయపాలెంలో ఆరోగ్య అవసరాల నిమిత్తం 12 కిలోమీటర్లు కరవది వెళ్లాల్సి ఉందన్నారు. అలాంటి పరిస్థితి లేకుండా 104 వాహనం ద్వారా నెలకు రెండుసార్లు సేవలు 108 అత్యవసర సమయాల్లో అందుబాటులో ఉన్నాయన్నాని తెలిపారు. హృద్రోగ, జనరల్ మెడిసన్, కంటి, గైనకాలజిస్ట్, చిన్న పిల్లల వైద్యులు సేవలందించారు. మెడికల్ ఆఫీసర్ సుందర్‌ప్రసాద్, పేతురు, బాబు పాల్గొన్నారు.


చీమకుర్తి: వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ


గుండాయపాలెంలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

భూగర్భ జలాలు పెంచేలా కృషి చేయాలి


ఎవెన్యూ ప్లాంటేషన్‌ను పరిశీలిస్తున్న పీడీ శీనారెడ్డి

- డ్వామా పీడీ శీనారెడ్డి

పుల్లలచెరువు: గ్రామీణ ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెంచే విధంగా ఉపాధి సిబ్బంది కృషి చేయాలని డ్వామా పీడీ శీనారెడ్డి కోరారు. గురువారం ఆయన మండలంలోని పుల్లలచెరువు, పిడికిటివానిపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఉపాధి హామీ సిబ్బంది సమావేశంలో ఆయన మాట్లాడారు. పశ్చిమ ప్రాంతంలో నీటి శాతం తక్కువగా ఉన్నందుతో గ్రామీణ ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెంచే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. ముఖ్యంగా ఇంకుడు గుంతలు తీయించడం, పొలాల్లో కందకాలు తవ్వించడం, నీరు లేని బావుల వద్ద నీరు ఎలా ఉంటుందనే దానిపై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఉద్యానవన పంటల సాగు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనంతరం గ్రామాల్లో ఎవెన్యూ ప్లాంటేషన్, ఉద్యాన వన పంటలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈయన వెంట ఎంపీడీవో మరియదాసు, ఏపీడీ, సిబ్బంది పాల్గొన్నారు.

14 మంది జూదరుల అరెస్టు

బేస్తవారిపేట: మండలంలోని పూసలపాడు సమీపంలోని పొలాల్లో పేకాట ఆడుతున్న 14 మందిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ బి.నరసింహారావు తెలిపారు. భారీ స్థాయిలో పేకాట ఆడుతున్నారనే సమాచారంతో సీఐ రాజేష్‌కుమార్ ఆధ్వర్యంలో తనిఖీలు చేశారు. పేకాట రాయుళ్ల నుంచి రూ.1,23,700 నగదు, 18 సెల్‌ఫోన్‌లు, 10 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

పుల్లలచెరువు: మండలంలోని తెల్లగట్లలో పేకాట ఆడుతున్న వారిపై గురువారం దాడులు నిర్వహించినట్లు ఎస్ఐ శ్రీహరి తెలిపారు. పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.2240 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు ఎస్ఐ తెలిపారు.

విధులు బహిష్కరించిన న్యాయవాదులు

గిద్దలూరు రూరల్: స్టాంపు విలువ పెంచినందుకు నిరసనగా న్యాయవాదులు రెండు రోజుల పాటు కోర్టుకు వెళ్లకుండా విధులు బహిష్కరిస్తున్నట్లు గిద్దలూరు బార్ అసోషియేషన్ అధ్యక్షుడు షేక్ యాసిన్‌బాషా తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.

శిద్దా సుధీర్‌కు ఎంటర్ ప్రెన్యూర్ అవార్డు


అవార్డు అందుకుంటున్న శిద్దా సుధీర్

ఒంగోలు: ప్రముఖ పారిశ్రామిక వేత్త, తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు శిద్దా సుధీర్‌కుమార్ ఔట్ స్టాండింగ్ బిజినెస్ ఎంటర్ ప్రెన్యూర్ అవార్డును అందుకున్నారు. గురువారం స్థానిక శిద్దా సుధీర్ చాంబర్‌లో జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ ఒంగోలు ప్రతినిధులు ఈ అవార్డును ఆయనకు అందించారు. జేసీఐ ఒంగోలు అధ్యక్షుడు పులి రామాంజనేయులు, పాస్ట్ నేషనల్ ప్రెసిడెంట్ నైనాల రామకృష్ణ, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ పి.ప్రకాష్, జేసీఐ ఒంగోలు పాస్ట్ ప్రెసిడెంట్ వీవీ రమణ, ప్రతినిధులు బి.పవన్‌కుమార్, సూరే ఏడుకొండలు, శివకోటిరెడ్డి, మాల్యాద్రి నాయుడు, పార్థసారథి, ఎంవీ సుబ్బారావు, శ్రీకాంత్, పువ్వాడ రాజేష్, తిరుపతిరెడ్డి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొని శిద్దా సుధీర్‌ను సత్కరించారు.

రక్తదానం అంటే ప్రాణదానం


ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీలో రక్తదానం చేసిన శ్రీహర్షిణి విద్యార్థులు

ఒంగోలు టౌన్: రక్తదానం చేయడమంటే ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేసినట్లేనని రెడ్‌క్రాస్ చైర్మన్ మాంటిసోరి ప్రకాష్ అన్నారు. గురువారం నగరంలోని కొత్త కూరగాయల మార్కెట్ వద్దగల ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీహర్షిణి డిగ్రీ అండ్ పీజీ కళాశాల యూత్ రెడ్‌క్రాస్ విద్యార్థులు 32 మంది రక్తదానం చేశారు. అనంతరం ప్రకాష్ మాట్లాడుతూ యువకులు రక్తదానం చేయడం వలన ఎంతో మందిని ఆదుకున్నట్లు అయిందన్నారు. క్రమం తప్పకుండా ప్రతి ఏడాది రక్తదానం చేస్తున్నారని ప్రిన్సిపాల్ ఆంజనేయులు తెలిపారు. ఈసీ మెంబర్ మంగళగిరి నరసింహారావు విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. పీజీ కో ఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

దళిత ఆదివాసీలకు ప్రాధాన్యం ఇవ్వాలి


మాట్లాడుతున్న డీబీఆర్‌సీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అల్లాడి దేవకుమార్

ఒంగోలు: రాజకీయ పార్టీలు తమ మ్యానిఫెస్టోల్లో దళిత ఆదివాసీల సంక్షేమం, అభివృద్ధికి అధిక ప్రాధాన్యత కేటాయించాలని దళిత బహుజన రీసోర్సు సెంటర్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అల్లాడి దేవకుమార్ అన్నారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో దళిత ఆదివాసీ మేనిఫెస్టో 2024 పై జిల్లా స్థాయి సదస్సు నిర్వహించారు. దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కరువది సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 23 శాతానికిపైగా ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన ప్రజలు ఉన్నారన్నారు. దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు పాలడుగు విజేంద్ర బహుజన్ మాట్లాడుతూ అణగారిన వర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి ఉద్దేశించిన నిధుల, పథకాలను దళిత గిరిజనులకు అందేలా రాజకీయ పార్టీలు కృషిచేయాలన్నారు. డిప్యూటీ కలెక్టర్ ఎం.పేరయ్య మాట్లాడుతూ వారి ఆకాంక్షలకు అనుకూలమైన మేనిఫెస్టో రూపొందించాలన్నారు. ఇండిపెండెంట్ లేబర్ పార్టీ అధ్యక్షులు దాసరి సుందరం, గిరిజన మహిళా నాయకురాలు మెలికే అంజమ్మ మాట్లాడుతూ మహిళలు, చిన్నారులపై జరుగుతున్న హింసదాడులు, అంటరానితనాన్ని, వివక్షతను నిర్మూలించేందుకు పార్టీలు కృషిచేయాలన్నారు. దళిత సేవ రాష్ట్ర నాయకులు గర్నెపూడి ప్రేమ్‌కుమార్ మాట్లాడారు. డీబీఆర్‌సీ ట్రైనింగ్ కోఆర్డినేటర్ ఎం.హేమలత అధ్యక్షత వహించగా రీజనల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు, ఏరియా కోఆర్డినేటర్లు గుత్తి కోటేశ్వరరావు, గోపనబోయిన వెంకట్రావు, గుంటూరు నాగమణి, మాలమహానాడు నాయకులు కె.వెంకటేశ్వర్లు, దళిత కళామండలి నాయకులు సీహెచ్ సంపత్‌కుమార్ , జిల్లాలోని వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడులు హేయం


నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న నేతలు

ఒంగోలు: జర్నలిస్టులపై దాడులు హేయమైన చర్య అని ఏపీడబ్ల్యూజేఎఫ్ నేతలు విమర్శించారు. ఢిల్లీలో న్యూస్ క్లిక్ సంస్థను మూసివేయడం, జర్నలిస్టులపై అక్రమ కేసులు బనాయించడం వ్యతిరేకిస్తూ గురువారం స్థానిక జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. జిల్లా అధ్యక్షుడు గొట్టిపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో జర్నలిస్టులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. న్యూస్ క్లిక్ కార్యాలయంపై దాడి చేయడం, జర్నలిస్టుల ఇళ్లపై సీబీఐ, ఈడీ అధికారులు దాడులు నిర్వహించడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించేవారి నోరు నొక్కేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసిందని, కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా విభజించారన్నారు. జిల్లా కార్యదర్శి ఎస్‌పీ బ్రహ్మం తదితరులు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వరకుమార్‌కు వినతిపత్రం అందించారు.

ఉత్సాహంగా జిల్లా స్థాయి రెజ్లింగ్ పోటీలు


క్రీడాకారులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

దర్శి: స్థానిక ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ జూనియర్ కళాశాలలో జిల్లా స్థాయి రెజ్లింగ్ పోటీలు ఉత్సాహంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.మాధవరావు ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందని చెప్పారు. అడ్మిషన్లు, ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటాను వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా స్థాయిలో రాణించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను ప్రకటించారు. గ్రీకో అండ్ ఫ్రీ స్టైల్ విభాగంలో దర్శికి చెందిన సీహెచ్ బెంజిమెన్ -63కే, సన్నీబాబు-65కే, పి. విజయ్-61కే, కె.పౌలు-60కే, వెలుగొండకు చెందిన ఓ.కార్తీక్-57కే, ఆర్.తిమోతి-55కే, ఎం. ఏసుపాదం -97కే, పి.రాహుల్-130కేలు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. న్యాయనిర్ణేతలుగా పీఈటీలు బొడ్డు సుబ్బారావు, ఎస్. చంద్రశేఖరరావులు వ్యవహరించారు. క్రీడాకారులను అండర్-19 ఎస్‌జీఎఫ్ సెక్రటరీ ఆదినారాయణ, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె. రాజశేఖర్, నారాయణరాజు, సిబ్బంది అభినందించారు.

క్రీడాకారులకు అభినందన సభ


విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

దొనకొండ: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వీవీ రామాంజనేయులు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులకు గురువారం అభినందన సభ ఏర్పాటు చేశారు. ఇటీవల ఒంగోలులోని మున్సిపల్ హైస్కూల్లో నిర్వహించిన క్రీడల్లో ప్రతిభ కనబరచిన వారు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వారిలో ఫుట్‌బాల్ అండర్ 17లో ఎస్.జస్టిస్ మాన్సన్, షేక్ గఫూర్, అండర్-14లో ఈ.సందీప్, ఈ.సంజయ్, నెట్‌బాల్ అండర్ 17లో జి.కోటేష్, బి.సాల్మన్‌రాజు, ఆర్.శ్వేత, అండర్ 14లో టి.అరవింద్, ఏ.నాగదివ్య, జి.హదస్సా, ఖోఖో అండర్-17లో బి.శ్రావణి రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటారని వ్యాయామ ఉపాధ్యాయుడు కాలే నరసింహారావు తెలిపారు.

ఎయిడెడ్ పాఠశాల తనిఖీ

కొమరోలు: మండలంలోని గోపాలునిపల్లె ఏబీఎం ఎయిడెడ్ పాఠశాలను మార్కాపురం డిప్యూటీ డీఈవో చంద్రమౌళీశ్వర్ గురువారం తనిఖీ చేశారు. ఏబీఎం ఎయిడెడ్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని కోరుతూ పాఠశాల యాజమాన్యం అధికారులకు విన్నవించుకోగా డీఈవో ఆదేశాల మేరకు డిప్యూటీ డీఈవో చంద్రమౌళీశ్వర్ గురువారం పాఠశాలను పరిశీలించారు. ప్రాథమికపాఠశాలలో విద్యార్థులు ఎవరూ లేరని, ఉన్నత పాఠశాలలో ఐదుగురు మాత్రమే విద్యార్థులు ఉన్నారని డిప్యూటీ డీఈవో తెలిపారు. 1 నుంచి 10వ తరగతి వరకు 53 మంది విద్యార్థులు ఉన్నట్లు ఆన్‌లైన్ పాఠశాల యాజమాన్యం పేర్కొన్నదని, సంబంధిత నివేదికను డీఈవోకు అందిస్తున్నట్లు తెలిపారు. వీరి వెంట బేస్తవారిపేట, రాచర్ల ఎంఈవోలు జింకా వెంకటేశ్వర్లు, గిరిధరశర్మ ఉన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో అందరికీ ఆరోగ్యం


బత్తుల జాలమ్మను వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ దినేష్ కుమార్


మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

- దీర్ఘకాలిక వ్యాధులపై కూడా దృష్టి పెట్టాలి
- జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్ దినేష్ కుమార్

అల్లూరు (కొత్తపట్నం): 'ఏమ్మా పెద్దమ్మ మీకు ఏమి బాగులేదు ఇక్కడకు ఎందుకు వచ్చావు, ఏమైనా పరీక్షలు చేశారా' అని ఎస్సీ కాలనీ వాసి బత్తుల జాలమ్మను కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అడిగారు. అల్లూరులో సచివాయలం-2లో ఏర్పాటుచేసి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గురువారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. శిబిరానికి వచ్చిన వారి వివరాల నమోదు, వారికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడానికి ప్రత్యేకంగా ఏర్పాటు కేంద్రాలను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. అందు కోసం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రూపొందిందన్నారు. ఇందులో భాగంగా గత నెలలో రెండు వారాలు పాటు వలంటీర్ల సహకారంతో ఎంఎల్‌హెచ్‌పీలు (సీహెచ్‌వోలు), ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు వారి పరిధిలో ఇంటింటికెళ్లి ప్రజల ఆరోగ్య సమస్యలపై వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రజల అవసరాలకు తగినట్లుగా స్థానికంగానే సచివాలయ పరిధిలో ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం వైద్యలతో పాటు ప్రయివేటు స్పెషలిస్ట్ డాక్టర్లతోనూ ఈ శిబిరాలలో వైద్యం అందిస్తున్నట్లు వివరించారు., కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ జి.అర్చన, తహసీల్దార్ బీవీ రమణారావు, ఎంపీడీవో పి.సుజాత, వైద్యులు ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ సీహెచ్ జీవన్, డాక్టర్ హేమంత్ కుమార్, యుడీసీ శరత్, సర్పంచ్ నంబూరి సూర్యానారాయణ, ఎంపీటీసీ సభ్యుడు మిట్నసల శాంతారావు, ఉపసర్పంచ్ తాటిపర్తి సుబ్బారెడ్డి, కోఆప్షన్ మెంబర్ బాజీ, విరేపల్లి రామచంద్రారెడ్డి, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇ- క్రాప్ బుకింగ్‌పై ఆరా

అల్లూరు (కొత్తపట్నం): అల్లూరు మెట్ట పొలాలను ఏఎస్ దినేష్ కుమార్ గురువారం పరిశీలించారు. ఇ-క్రాప్ బుకింగ్, ఈకేవైసీ నమోదు పై ఆరా దీశారు. ఎన్ని ఎకరాలు సాగుబడి చేస్తున్నారని తెలుసుకున్నారు. ఒక్కో ఎకరానికి రూ.10 వేలు ఖర్చు అయ్యిందని రైతులు వివరించారు. రైతులందరు ఎఫ్‌జీలుగా ఏర్పడాలని కలెక్టర్ సూచించారు. అనంతరం అక్కడే పనిచేస్తున్న కూలీలను వారి స్థితిగతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. తరువాత కొత్తపట్నంలో ప్రకృతి వ్యవసాయం సాగుబడి చేస్తున్న నాటారు అంజనేయులు పంట పొలాలను పరిశీలించారు. 75 సెంట్ల విస్తీర్ణంలో 25 రకాల పంటలు సాగుబడి చేస్తున్న పంటలను చూడటంతో అభినందించారు. పిట్టు వెంకటేశ్వర్లరెడ్డి 40 సెంట్లలో ట్యాంగ్-73 రకం వేరుశనగ పంటలో 28 బస్తాలు దిగుబడులు రావడాన్ని లెక్టర్‌కు వివరించారు. ఎలాంటి రసాయనాలు వినియోగించకుండా లాభదాయకంగా సాగుబడి చేస్తున్నామని చెప్పారు. వ్యవసాయాధికారి ఎస్.శ్రీనివాసరావు, జిల్లా ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్ట్ మేనేజర్ సుభాషిణి, వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్‌బాబు, జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆళ్ల రవీంద్రరెడ్డి, తహసీల్దార్ బీవీ రమణారావు, ఏవో మోహన్‌రెడ్డి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నరసింహులు పాల్గొన్నారు.


ప్రకృతి వ్యవసాయి సాగును పరిశీలిస్తున్న కలెక్టర్ దినేష్ కుమార్